


# మన దునియా

Our News Our World

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 261 | ఏప్రిల్ 9 గురువారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-





# విచారణ నివేదికల్లో తప్పు అని తేలినా వెంకటస్వామి పై చర్యలు తీసుకోక పోవడం పై అనుమానాలు ..!?

ఒక్కడి ఉద్యోగం కోసం 24 మంది చిరు ఉద్యోగస్తుల వేతనాలు ఆపిన "దళిత ద్రోహి" "నకిలీ బాస్"లి

ఇంచార్జి డిసిపిఓ అని చెప్పుకుంటూ తిరుగుతున్న వెంకటస్వామి పైన చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనుకంజ వేయటం లో అంతర్యం ఏమిటి?

కాంట్రాక్ట్ పిరియడ్ ముగిసి 18 నెలలు అయినా కూడా పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు

నకిలీ అనుభవ ధ్రువపత్రాలు పెట్టింది సమాజానికి తెలియంది కాదు కదా..!?

'పులి'గంటి సుప్రియ సవాల్ కు స్పందించని "దళిత ద్రోహి"

తను డీసీపీఓ కాదని ఆర్టిఐ ద్వారా సమాచారం ఇచ్చింది డిడబ్ల్యూ

అతనికి జీతం ఎలా ఇస్తారు దీని వెనుక ఉన్నతాధికారుల సపోర్టు ఉన్నదా!

డిసిపిఓ కాపాడుతున్న షాడో అధికారి ఎవరు!

ఎంతమంది అధికారులకు ఆమ్యామ్యాల ముట్ట చెబుతున్నారు!?

**మనదునియా,జయశంకర్ భూపాలపల్లి జిల్లా:ఏప్రిల్ 08**

గత కొన్ని రోజులనుండి భూపాలపల్లి జిల్లా బాలరక్షభవన్ లో పనిచేస్తున ఇంచార్జ్ డిసిపిఓ నని చెప్పుకుంటూ, భూపాలపల్లి లో తన ఉనికిని కాపాడుకోవడం కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్న 'దళిత ద్రోహి' 'బోగస్ బాస్' అయిన ఆముదాల వెంకటస్వామి ఉద్యోగ కాంట్రాక్ట్ పిరియడ్ ముగిసి 18 నెలలు పూర్తి అయినది. అయినా కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల కాంట్రాక్ట్ గడువు 11 నెలలు మాత్రమే ఉంటుంది. తదుపరి కాంట్రాక్ట్ ఇవ్వాలి అంటే ఆ ఉద్యోగి ఎలాంటి తప్పుడు పనులు చేయకుండా, మార్గదర్శకాలకు లోబడి పని చేస్తే కాంట్రాక్ట్ తిరిగి ప్రభుత్వానికి మరియు కాంట్రాక్ట్ ఉద్యోగి మధ్యలో అగ్రిమెంట్ అవుతుంది. ఒకవేళ 11 నెలల తర్వాత అగ్రిమెంట్ కాకుంటే ఆ ఉద్యోగస్తున్ని కి ప్రభుత్వానికి మధ్య ఏలాంటి సంబంధం ఉండదు. కానీ ఈ ఇంచార్జి డీసీపీఓ అని చెప్పుకుంటున్న దళిత ద్రోహి కాంట్రాక్ట్ అయిపోయి 18 నెలలు పూర్తి అయినది. అంటే ఈ ఉద్యోగికి ప్రభుత్వనికి ఎలాంటి సంబంధం ఉండదు అని చట్టం చెబుతుంది అని న్యాయ నిపుణులు

## రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోంది: కవిత

**మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 08**

దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చిన సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు(బుధవారం) తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు.




## తమిళనాడు ఎన్నికల్లో కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్

**మన దునియా,తమిళనాడు: ఏప్రిల్ 08**

తమిళనాడు ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా పాల్గొననున్నారు. కాంగ్రెస్ తరఫున ఆయన్ను స్టార్ క్యాంపెయినర్‌గా



## ఖరీఫ్ సీజన్‌లో న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,534 కోట్లు.. కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం

**మన దునియా,న్యూఢిల్లీ:ఏప్రిల్ 08**




న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బడ్జెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది.వ.కాగా, జైపూర్

## కాళేశ్వరం, దేవాదుల నిర్వహణపై హరీశ్ సీరియస్.. మంత్రి ఉత్తమ్‌కు లేఖ

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 08**

కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి బహిరంగ లేఖ రాశారు. కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పంపులు, మోటార్లు పాడైపోయేలా కావాలనే ఇలాంటి కుట్ర జరుగుతోందని ఆరోపించారు. భారీ నీటి పారుదల మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవని, వాటిని ఇష్టానుసారం స్టార్ట్-స్టాప్ చేస్తే తీవ్ర నష్టం తప్పదన్నారు. ఇలా పదే పదే ఆపడం వల్ల వైబ్రేషన్స్ వచ్చి పంపులు,



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ఖరీఫ్ సీజన్‌లో న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,534 కోట్లు.. కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ రిఫైనర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది..

## కెసిఆర్ తో కీలక భేటీ

**ఎర్రవల్లి ఫాంహౌస్‌కు కేటీఆర్, హరీశ్... కేసీఆర్‌తో భేటీ**

**రంగారెడ్డి జిల్లాలో ప్లీనరీ లేదా జనరల్ బాడీ**




**మన దునియా,హైదరాబాద్, ఏప్రిల్ 08**

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు భేటీ అయ్యారు. ఈరోజు(బుధవారం) ఉదయం ఎర్రవల్లి ఫాంహౌస్‌కు చేరుకున్న మాజీ మంత్రులు.. కేసీఆర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్లీనరీ నిర్వహించడంపై ప్రధానంగా చర్చించారు. ఏప్రిల్ 27న ప్లీనరీ లేదా జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించే యోచనలో గులాబీ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్లీనరీ లేదా జనరల్ బాడీ పెట్టాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు సమాచారం. కేసీఆర్‌తో భేటీ అనంతరం దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. .కాంగ్రెస్ సీనియర్ నేత, జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి.. బీఆర్ఎస్ పార్టీలో చేరికపై కూడా నేటితో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. కేసీఆర్‌తో భేటీ అనంతరం జీవన్ రెడ్డిని మాజీ మంత్రి కేటీఆర్ కలవనున్నారు. జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీలోకి కేటీఆర్ స్వయంగా ఆహ్వానించనున్నట్లు సమాచారం. ఆపై కేసీఆర్‌తో జీవన్ రెడ్డి సమావేశం అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత వారం రోజులుగా మాజీ మంత్రి కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈరోజు ఉదయమే ఆయన హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్ భేటీ అయి చర్చించారు..

## తమిళనాడు ఎన్నికల్లో కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

ఏఐసీసీ ప్రకటించింది. విడుదల చేసిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలనూ చేర్చింది. కాగా.. తమిళనాడులో తెలుగువారి సంఖ్య ఎక్కువగానే ఉన్న నేపథ్యంలో అక్కడ సీఎం రేవంత్‌రెడ్డి ప్రచారం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే తమిళనాడులో డీఎంకేతో కలిసి కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తోంది. పొత్తులో భాగంగా మొత్తం 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆ పార్టీ పోటీ చేస్తుండగా.. అందులో 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు సీనియర్ పరిశీలకుడిగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఏఐసీసీ నియమించింది..



# కాళేశ్వరం, దేవాదుల నిర్వహణపై హరీశ్ సీరియస్.. మంత్రి ఉత్తమ్‌కు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

ఇంప్లర్స్, మోటార్లు పాడైపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విధంగా మోటార్లను పాడు చేయడం ఉద్దేశపూర్వకంగా జరుగుతోందా? గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఈ కుట్ర జరుగుతోందా? ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా? అని మాజీ మంత్రి ప్రశ్నించారు.చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని ఆయన లేఖలో పేర్కొన్నారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. ఇంజినీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్‌కు అనుగుణంగా పంపులను నిరంతరాయంగా నడపాలని డిమాండ్ చేశారు. 'మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ఈ ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దు' అని హరీశ్ రావు లేఖలో హెచ్చరించారు..

# రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోంది: కవిత

**కొత్త రాజకీయాలను పరిచయం చేస్తా..**


రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు.

**ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తా..**

ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు..

# విచారణ నివేదికల్లో తప్పు అని తేలినా వెంకటస్వామి పై చర్యలు తీసుకోక పోవడం పై అనుమానాలు ..!?

(మొదటి పేజీ తరువాయి)



BHPL. Amrutha Varshini Akshara Swachanda Seva Society
Regd. No. 620/2010
H.No. 19-25/1, Karalmarks Colony,
(V) & (M): BHUPALPALLY, Dist. WARANGAL.
Founder: Kusuma Shyam Prasad
Cell: 9701964533, 9948538655

Ref. Date: 05-01-2015

SERVICE CERTIFICATE
(TO WHOMESOEVER IT MAY CONCERN)

This is to certify that Mr. AMUDALA VENKATA SWAMY S/O MADHUNAIAH worked as Orphanage Home Incharge in BHPL-Amrutha Varshini Akshara Swachanda Seva Society from 07-06-2011 to 31-12-2014,

As a Orphanage Home Incharge, He handled responsibilities entrusted by the authorities and his work performance is good and satisfactory.


Thanking you,

Founder
Kusuma shayam Prasad
BHPL-Amrutha Varshini Akshara Swachanda Seva Society
Bhupalpally, Warangal District.

For: BHPL AMRUTHA VARSHINI AKSHARA SWACHANDA SEVA SOCIETY
President Secretary

Issued copy under RTI Act 2005
District Welfare Officer
Women, Children Disabled & Seniorcitizens Dept.

చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే... 2018 లో ప్రభుత్వాన్ని పక్కదారి పట్టించి నకిలీ అనుభవ ధ్రువీకరణ పత్రం పెట్టి ఉద్యోగం సంపాదించిన ఈ అక్రమార్కుడు అప్పటినుంచి తన పలుకుబడి తో పనిచేసుకుంటూ వస్తున్నాడు. గతం లో పని చేసిన అధికారులు ఈ నకిలీ సర్టిఫికెట్ పెట్టి ఉద్యోగం చేస్తున్న నకిలీ బాస్ బాగోతం బట్టబయలు కాగా, అప్పటినుంచి ఈ నకిలీ బాస్ కాంట్రాక్ట్ రెన్యువల్ ఆగిపోయి 18 నెలలు కావస్తుంది. ఈ విషయం ఇలా ఉంటే, 2021 లో ప్రభుత్వం కండ్లు కప్పి 'లా కోర్సు' రెగ్యులర్ గా చదివింది బయటపడింది. ఈ రెండు తప్పులు జరగడం వలన ఈ నకిలీ బాస్ రెనివల్ ఆగిపోయింది.ఈ నకిలీ బాస్ చేసిన తప్పిదం పై ప్రభుత్వం విచారణ చేపట్టగా, ఈ విచారణలో మరికొంతమంది అనే విషయం బయటపడింది. ఈ బోగస్ బాస్ తప్పిదం వలన మహిళా శిశు సంక్షేమ శాఖ లో కాంట్రాక్ట్ ప్రాతిపాదికన సరియైన పత్రాలు పెట్టి ఉద్యోగాలు చేస్తున్న ఉద్యోగులకు, పాపం రెక్కాడితే కానీ డొక్కాడని చిరు ఉద్యోగులు కూడా ఈ నకిలీ బాస్ చేసిన తప్పిదానికి శిక్ష అనుభవించవలసి వస్తుంది. ఈ చిరుద్యోగులకు కూడా 18 నెలల నుండి వేతనాలు ఆపి వేయించిన ఘనత ఈ నకిలీ బాస్, దళిత ద్రోహిదే అనేది వాస్తవం అని కొంతమంది చిరు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తి తన పలుకుబడీ ఉపయోగించి ప్రజా ప్రతినిధులకు తప్పుడు సమాచారం ఇప్పించి, అధికారులకు చెప్పించినట్లు సమాచారం. అంతేకాకుండా ఈ నకిలీ బాస్ దళిత ద్రోహి ఒక్కడి ఉద్యోగం కాపాడుకోవడం కోసం 24 మంది చిరు ఉద్యోగులను భళి చేయడం ఎంతవరకు సమంజసం అని సంబంధిత అధికారులకు ఆవేదనతో చెప్పుకున్న పలితం లేకుండా పోతుంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా ఈ నకిలీ డిసిపిఓ కు అసలు అధికారం ఏమాత్రం లేకున్నా జిల్లా కలెక్టర్ మౌఖిక ఆదేశాలతో పని చేస్తున్నా అని చెప్పడం హాస్యాస్పదం. ఈ మధ్యలో మనదునియా అదనపు కలెక్టర్ తో చరవాని ద్వారా వివరణ కోరగా మౌఖిక ఆదేశాలు చెల్లవు, వ్రాతపూర్వకంగంగా ఆదేశాలు ఉంటేనే చెల్లుతుంది అని తెలియచేడం విశేషం. అందుకని ఈ దళిత ద్రోహి, నకిలే బాస్ లా వ్యవహరిస్తున్న ఆముదాల వెంకటస్వామి పైన శాఖపరమైన చర్యలు తీసుకుంటారా లేక అధికారులు అతని పలుకుబడికి జంకుతున్నారా అనిది మరికొంతకాలం వేచిచూడాల్సిందే అని భూపాలపల్లి ప్రజలు గుసగుసలాడుతున్నారు.



## నాదర్‌గూల్ భూముల వ్యవహారంపై హరీశ్ రావుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్

నాదర్‌గుల్‌లో భూములను 2014లోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంస్థలకు అప్పగించిందని, వారి హయాంలోనే ఆ సంస్థల పేరిట రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కూడా జరిగిందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. నాడు జరిగిన రిజిస్ట్రేషన్‌తో తమ ప్రభుత్వానికేం సంబంధమని మండిపడ్డారు. నాదర్‌గుల్ భూములను తమ ప్రభుత్వం హయాంలో కట్టబెట్టినట్లు ఆరోపణలు చేయడాన్ని ఆయన ఖండించారు.హరీశ్ రావు చెబుతోన్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అన్నారు. ఆ సమయంలో బీఆర్ఎస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. తమకు నాలా కన్వర్షన్ ఇవ్వలేదని భూములు పొందినవారు 2022లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తే, నాటి కేసీఆర్ ప్రభుత్వం కనీసం కౌంటర్ దాఖలు చేయలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక ఆ భూములు ప్రభుత్వానివేనని కౌంటర్ దాఖలు చేశామని వెల్లడించారు.నాడు వాటాల కోసం భూములు కట్టబెట్టిన వారు ఇప్పుడు తమపై నిందలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఎవరూ లేరని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నాదర్‌గుల్ భూముల వ్యవహారానికి సంబంధించిన కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే నిరూపించాలని సవాల్ చేశారు. కాగా, నాదర్‌గూల్ భూముల వ్యవహారంపై ఇటీవల రాజకీయ దుమారం చెలరేగుతోంది. రూ.7 వేల కోట్ల విలువైన 373 ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టిందని హరీశ్ రావు ఆరోపిస్తున్నారు. అయితే ఈ భూమి యజమాని ఏక్యూ రియాల్టర్ అని చెబుతున్నారు. ఇది ప్రైవేటు భూమి అని హైకోర్టు, సుప్రీంకోర్టు గుర్తించాయని ఏక్యూ రియాల్టర్ అడ్వకేట్ ఇటీవల తెలిపారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన..

**హైదరాబాద్,అమరావతి,ఏప్రిల్ 08**

తెలుగు రాష్ట్రాల్లోని వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్ వచ్చింది. రెండు రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములు, మెరుపులతోపాటు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి తెలంగాణ, రాయలసీమతోపాటు తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉత్తర, దక్షిణ ద్రోణి ఏర్పడిందని పేర్కొంది. దీని ప్రభావంతో ఏపీలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు చేసింది.

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం..

బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి రెండు ప్రాంతాల్లో కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు వేగంతో వీస్తాయని చెప్పింది. ఇక గురు, శుక్రవారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి, రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని వివరించింది.

దక్షిణ కోస్తా ఏపీలో..

బుధ, గురు వారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందంది. ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయంది. శు క్రవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందంది.

రాయలసీమలో..




బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది. గురు, శుక్ర వారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది.

తెలంగాణలో రాగల మూడు రోజుల వాతావరణ పరిస్థితులు..

ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో ఉపరితల చక్రవాత ఆవర్తనం సముద్ర మట్టం నుంచి 0.9 కిలోమీటర్ల ఎత్తులో బుధవారం ఏర్పడిందని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో ఈ రోజు (బుధవారం) తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు ఒకటి రెండు జిల్లాల్లో కురిసే అవకాశం ఉంది. రానున్న మూడు రోజులు రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. ఈ రోజు రాష్ట్రంలోని ఒకటి.. రెండు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈదురుగాలులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది..

# పోర్ట్ వరంగల్ సబ్ రిజిస్టర్ రూట్ సపరేట్






**బరితెగించిన"సబ్ రిజిస్ట్రార్"..!?**

**నాన్ లేఅవుట్ వెంచర్ లలోని ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయడంలో మొనగాడు...**

**నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసిన ఘనుడు...**

**ఫోర్ట్ వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పైలు కదలాలంటే సార్ కి ముడుపులు ముట్టచెప్పాల్సిందే...**

**ఏసిబి అధికారులు కన్నేస్తే అనేక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం...**

**వరంగల్ బ్యూరో :**

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ఆ సబ్ రిజిస్ట్రార్ హవా జోరుగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. గత సంవత్సర క్రితం వరంగల్ కార్యాలయానికి సబ్ రిజిస్ట్రార్ గా బదిలీపై వచ్చిన ఆయన నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి అందినకాడికి దండుకున్నాడు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ఆ సబ్ రిజిస్ట్రార్ అవినీతికి కేరాఫ్ గా మారినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ అధికారి ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా రిజిస్ట్రేషన్ చేయడం ఇతగాడికి చాయ్ తగినంత సులభం అని కార్యాలయం బయట బ్రోకర్లు కోడై కూస్తుశీడటం బహిరంగ రహస్యమే. ఫోర్ట్ వరంగల్ సబ్ రిజిస్ట్రార్ నిబంధనలకు విరుద్ధంగా నాన్ లేఅవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసి అందినకాడికి దండుకున్నాడు

# అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్: ఎంపీ లక్ష్మణ్

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 08**

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు..వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు.బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు.తెలంగాణలో హెట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు.



ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది హెట్ స్పీచ్ కాదా? అని సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు.బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు..

# అంబేద్కర్ జయంతి ఉత్సావా కమిటీ ఆహ్వాన పత్రిక

**చల్వాయి అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు పసులాది ముఖేష్**

**ములుగు జిల్లా ఏప్రిల్ 08 మన దునియా**



గోవిందరావుపేట మండలం లోగల చల్వాయి గ్రామంలో జరిగే 135 వ అంబేద్కర్ జయంతి వేడుకలకు చల్వాయి అంబేద్కర్ ఉత్సవ కమిటీ తరఫున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పైడాకుల కృష్ణమూర్తి గారిని మరియు సర్పంచ్ మేకల రాధ సుదర్శన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి దళిత రత్న అవార్డ్ గ్రహీత గణపక సుధాకర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వేల్పకుండా ప్రకాష్ మరియు మాజీ ఉప సర్పంచ్ తేళ్ల హరిప్రసాద్ కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి చిక్కుల వెంకటేష్ మాజీ ఎంపీటీసీ బోనగని సారయ్య యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి పొన్నం సాయి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కసర్ల రాంబాబు తదితరులకు ఆహ్వాన పత్రికలు ఇచ్చి ఆహ్వానించడం జరిగింది అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు పసులాది ముఖేష్ మాట్లాడుతూ భారతరత్న రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 135 జయంతి వేడుకలు కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా చలువాయి గ్రామంలో ఏప్రిల్ 14 సాయంత్రం నాలుగు గంటలకు బస్టాండ్ ఆవరణలో కళాకారుల ధూమ్ దాంతో నిర్వహించడం జరుగుతుంది కావున సంబండా వర్గాలు పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు గణపాక సుధాకర్ దళిత రత్న అవార్డు గ్రహీత పంగా రవీందర్ కమిటీ కార్యదర్శి జన్నారుపు రాజలింగం ప్రచార కార్యదర్శి గొర్రెపాటి తరుణ్ కార్యవర్గసభ్యులు ఉల్లోజు రాజు తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ కాచిగూడ స్టేషన్‌లో మార్పులు.. రైళ్లపై కీలక అప్డేట్

**మన దునియా,కాచిగూడ:ఏప్రిల్ 08**




హైదరాబాద్‌లోని కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే అలర్ట్ జారీ చేసింది. ఈ నెలలో కాచిగూడ స్టేషన్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే పలు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు.దీంతో ఈ రైళ్లలో ప్రయాణం ప్లాన్ చేసుకున్న ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొత్తం 12 రైళ్లు పలు తేదీల్లో రద్దు చేయబడ్డాయి.కాచిగూడ నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే రైలు నంబర్ 67781ను ఈ నెల 10 నుంచి 18 వరకు రద్దు చేశారు. అలాగే మహబూబ్‌నగర్ నుంచి కాచిగూడ వచ్చే రైలు నంబర్ 67782ను 11 నుంచి 19 వరకు నిలిపివేశారు.ఇదే విధంగా కాచిగూడరాయచూర్ రైలు 67787, రాయచూర్‌కాచిగూడ రైలు 67788లను 11 నుంచి 18 వరకు రద్దు చేశారు. బోధన్‌కాచిగూడ రైలు 57414ను 11 నుంచి 19 వరకు నిలిపివేశారు.కాచిగూడ నుంచి గుంతకల్ వెళ్లే రైలు 57412, అలాగే కాచిగూడ నుంచి కర్నూలు సిటీకి వెళ్లే 17435 రైలు కూడా 10 నుంచి 18 వరకు రద్దు అయ్యాయి. కర్నూలు సిటీ నుంచి కాచిగూడ వచ్చే 17436 రైలు 11 నుంచి 19 వరకు నిలిపివేశారు.అదే విధంగా కాచిగూడరాయచూర్ రైలు 17693, రాయచూర్‌కాచిగూడ రైలు 17694లను 12 నుంచి 17 వరకు రద్దు చేశారు. కాచిగూడమహబూబ్‌నగర్ రైలు 77641, మహబూబ్‌నగర్‌కాచిగూడ రైలు 77642ను 11 నుంచి 18 వరకు రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు.మొత్తం మీద ఈ తాత్కాలిక రద్దులతో ప్రయాణికులు ముందుగా తమ ప్రయాణ వివరాలు చెక్ చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే సూచించింది.

# అక్రమ గుడుంబా తయారీపై కొయ్యూరు పోలీసుల మెరుపు దాడి

**మన దునియా,భూపాలపల్లి జిల్లా: ఏప్రిల్ 08**



జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం కొయ్యూరు పోలీస్‌లు అక్రమ గుడుంబా తయారీపై ప్రత్యేక దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో భాగంగా మల్హర్ మండలం కొండంపేట గ్రామానికి చెందిన కొరకాని సమ్మయ్య (40) అక్రమంగా గుడుంబా తయారు చేస్తుండగా పట్టుబడ్డాడు. అతని వద్ద నుండి 20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, సుమారు 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు.అలాగే అదే గ్రామానికి చెందిన చీర్ల రాజేశ్వరి (50) గుడుంబా తయారు చేస్తుండగా పట్టుబడింది. ఆమె వద్ద నుండి 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, సుమారు 50 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు.ఈ ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ గుడుంబా తయారీ మరియు విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.కొయ్యూరు ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ, ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

## ఏసీబీకి చిక్కిన ఎంఈఓ, స్కూల్ అసిస్టెంట్

**మన దునియా,గూడూరు:ఏప్రిల్ 08**

జిల్లాలోని గూడూరు మండలానికి చెందిన విద్యాశాఖాధికారితో పాటు స్కూల్ అసిస్టెంట్ ఒకరు లంచం తీసుకుంటూ చఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. రిటైర్ట్ ఉద్యోగికి రావాలసిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ బెనిఫిట్స్ బిల్లుల కోసం రూ. 15వేలు లంచం తీసుకుంటుండగా వరంగల్ యూనిట్ ఏసీబీ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు.గూడూర్ జిల్లా పరిషత్ స్కూల్‌లో హెడ్‌మాస్టర్‌గా, ఎంఈవోగా పనిచేస్తున్న అయోధ్యరాం, స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చంద్రమౌళి లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి వరంగల్ కోర్టు హాజరుపరిచామని ఏసీబీ అధికారులు వివరించారు...

## తెలంగాణ భవన్ ముట్టడికి ఉద్యమకారుల జేఏసీ యత్నం.. ఉద్రిక్తత

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 08**




తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సభ్యులు ముట్టడించారు. తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ వారు ఆందోళనకు దిగారు. పలువురు ఉద్యమకారులు తెలంగాణ భవన్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అదనపు బలగాలను అక్కడికి తరలించారు పోలీసులు. .పోలీసుల తీరుపై ఉద్యమకారుల జేఏసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఉద్యమకారుల సమస్యలపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదంటూ తెలంగాణ భవన్ వద్ద ఉద్యమకారుల జేఏసీ సభ్యులు ఆందోళన చేశారు. ఉద్యమకారుల ఆందోళనతో తెలంగాణ భవన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది..

## రైతుల హక్కులకు భంగం వాటిల్లితే సహించబోం..

### హైడ్రాకు మంద కృష్ణ మాదిగ వార్నింగ్

**మన దునియా,అమీన్ పూర్,ఐలాపూర్:ఏప్రిల్ 08**



హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈరోజు (బుధవారం) అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదంలో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. ఐలాపూర్‌లోని సర్వే నంబర్ -1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను భయభ్రాంతులకు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు హైడ్రా అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించిన రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు రావొద్దని కోరారు. రైతులకు ఉన్న లీగల్ హక్కులకు భంగం వాటిల్లితే సహించబోమని హెచ్చరించారు..

## రామగుండం రైల్వే స్టేషన్‌లలో పోలీసుల విస్తృత తనిఖీలు

**మన దునియా,రామగుండం: ఏప్రిల్ 08**

నేరాల నియంత్రణ, గంజాయి అక్రమ రవాణా మరియు వినియోగం అరికట్టేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఆదేశాల మేరకు రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఈరోజు రామగుండం రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన తనిఖీలలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పాల్గొన్నారు.యువత మరియు ప్రజల ఆరోగ్యానికి, ప్రాణాలకు హాని కలిగించే గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా రైల్వే స్టేషన్‌లో స్థానిక పోలీసులు,నార్కోటిక్ ట్రైనింగ్ స్నిఫర్ డాగ్, స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు,పార్సెల్ సర్వీస్ కేంద్రాలు, మహారాష్ట్ర వైపు నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయాణించే రైల్వే బోగీలు, అనుమానాస్పదంగా కనిపించే ప్రతి పార్సిల్, రవాణా బ్యాగులు, ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేశారు.గంజాయి, డ్రగ్స్ మరియు ప్రభుత్వం నిషేధించిన ఉత్పత్తుల రవాణాను అరికట్టే క్రమంలో ఈరోజు రైల్వే స్టేషన్‌లలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రవాణా,విక్రయాలు, గంజాయి పంటల సాగు చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే విక్రయదారులపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేసి,వారిపై నిరంతర నిఘా ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.మంచిర్యాల జిల్లాకు మహారాష్ట్ర మరియు ఇతర ప్రాంతాల నుంచి రైల్వే మార్గం ద్వారా గంజాయి రవాణా జరిగే అవకాశం ఉన్నందున విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నట్లు ఏసీపీ గారు తెలిపారు. ఈ తనిఖీలలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ రమేష్, అంతర్గం ఎస్ఐ వెంకట స్వామి, ఎన్టీపీసీ ఎస్ఐ లచ్చన్న,సర్కిల్ పోలీసులు,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.




# ఎమ్మార్పియస్ పోరాట ఫలితమే మంగపేటకు కరకట్ట శాంక్షన్

### గుగ్గిళ్ల సురేష్ ఎమ్మార్పియస్ జిల్లా నాయకులు

**మంగపేట ఏప్రిల్ 08: మన దునియా న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ పిలుపు మేరకు ఈ రోజు మంగపేట మండలంలో గుగ్గిళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతు గంపోనీగూడెం టు పోదుమూరు గోదావరికి కరకట్ట కోసం గత పది సంవత్సరాలనుండి సుదీర్ఘంగా పోరాడిన ఎమ్మార్పియస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ పోరాట ఫలితమే ఈ కరకట్ట శాంక్షన్ అయింది. ఎమ్మార్పియస్ పోరాడుతే పట్టు విడువదు సాధించే వరకు ఆ పోరాటం ఆగదు పది సంవత్సరాలనుండి పోరాటం వలనే ఈ రోజు కరకట్ట ప్రారంభం కావడం జరిగింది. ఎంతో మంది మంత్రులకు, ఎమ్మెల్యేలకు, కలెక్టర్ లకు వినతి పత్రాలు ఇచ్చి సాధించడం జరిగింది. గోదావర్లు వస్తున్నవి పేద ప్రజల భూములు గోదావర్లో వందల ఎకరాలు పోతున్నవి పోయినవి అని ప్రభుత్వం పట్టించుకోవాలి కరకట్ట కట్టాలి అని పోరాడినటువంటి నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఎమ్మార్పియస్ పోరాటం ఈ పోరాటాన్ని ప్రభుత్వం స్పందించి ఇప్పుడు గంపోనీగూడెం టు పోదుమూరు గోదావరికీ కరకట్టకు 137 కోట్లతో సాంక్షన్ చేసి కరకట్ట పనులు ప్రారంభించారు కరకట్ట కట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి అణగారిన పేద ప్రజాల గోదావరి ముంపు నుండి తప్పించిన మంత్రి సీతక్కకు ప్రత్యకమైన ధన్యవాదములు.

**ఎస్సి పోదుమూరు మాల మాదిగలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగలరు**

ఇందురమ్మ ఇండ్లు వస్తాయి అని ఎదిరి చూస్తున్న పోదుమూరు మాల




మాదిగలు అదేవిదంగా మా పోదుమూరు ఎస్సి మాల మాదిగలకు ప్రభుత్వం పట్టించుకోని మా మాల మాదిగలకు ఎత్తయిన ప్రదేశంలో ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించగలరని కోరుకుంటున్నాం కొంత మంది గుడిశలాల్లో ఉంట్టున్నారు కొంతమంది కిరాయి రూమ్ లో ఉంటున్నారు కొంతమంది ఒక ఇంట్లో మూడు నాలుగు కుటుంబాలు ఉంటున్నారు ఈ విషయాన్నీ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ చోరువ తీసుకొని మంజూరు చేయగలరని పోదుమూరు ఎస్సి కులాల ప్రజలు కోరుకుంటున్నారు ఫస్ట్ విడతలో ఇవ్వలేదు ఈ రెండో విడతలలోనైనా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి అని ఆశ పడుతున్న మాల మాదిగలు. మాల మాదిగలు పొదుమురులో ఉన్నారని ప్రభుత్వం అధికలు తెలుసుకొని ప్రత్యకంగా మాల మాదిగలకు నలభై ఇండ్లు మంజూరు చేయాలి అని ప్రభుత్వంను కోరుకుంటున్నాం ఇట్టి కార్యక్రమంలో పోదుమూరు గ్రామప్రజలు

## జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎమ్మెల్యేలు ఎంపీలు











**మన దునియా, వాజేడు:ఏప్రిల్ 08**

కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాది జిల్లా ఎమ్మెల్యేలు కొత్త భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అశ్వరావుపేట జారేఆదినారాయణ కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనెని సాంబశివరావు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రాం సయం రఘురాం రెడ్డి మహాబూబ్ నాగర్ పార్లమెంట్ సభ్య లు పొరిక బలరాం నాయక్ జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను అందజేయాలని ఉద్దేశంతో దిశా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ప్రాంతాల అభివృద్ధి కొరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు జిల్లాలో అభివృద్ధి పథంలో నడిపే విధంగా సహకరించాలని ప్రజా ప్రతినిధులను అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మండల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# కాళేశ్వరంపై విచారణ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై తీర్పును వాయిదా వేసిన హైకోర్టు

**మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 08**

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఈరోజు(బుధవారం) కీలక నిర్ణయం తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది.

**కేసు నేపథ్యమిదే..**

కాళేశ్వరం అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. ఈ జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ అధికారి ఎస్.కె. జోషి తదితరులు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు.

**పిటిషనర్ల వాదనలు..**

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు.

**ప్రభుత్వ కౌంటర్ వాదనలు..**




ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లందరికీ నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళు‌న్నామని, కాబట్టి ఈ పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం కోరింది.

**హైకోర్టు నిర్ణయం..**

చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ఇరుపక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత, నేడు వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ తీర్పు తెలంగాణ రాజకీయాల్లో అత్యంత కీలకం కానుంది. కమిషన్ విచారణ కొనసాగుతుందా లేదా అనే అంశంపై ఈ నెల 22వ తేదీన స్పష్టత రానుంది..

# ములుగు జిల్లాలోని చెరుకూరు గ్రామం వద్ద అంతర్ రాష్ట్ర వరి అక్రమ రవాణా ధాన్యం రాకుండా చెక్ పోస్ట్

**మన దునియా, వాజేడు,ఏప్రిల్:08**

యాసంగి ( రబి) సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ములుగు జిల్లాకు ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా వరి ధాన్యం అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం కీలక చర్యలు చేపట్టింది ఈ క్రమంలో చతిస్గఢ్ అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును ఏర్పాటు చేశారు ఈ చెక్ పోస్ట్ అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సిహెచ్ మహేందర్ జి ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి సయ్యద్ షా పైసల్ హుసైఏ మాట్లాడుతూ ఏసంగి సీజన్ లో అక్రమంగా ధాన్యం రవాణా పూర్తి నియంత్రించడం ద్వారా ప్రభుత్వానికి నష్టం జరగకుండా చూడడమే ప్రధాన లక్షణం తెలిపారు అలాగే రైతులకు నాణ్యమైన కనీస మద్దతు ధర ( ఎంఎస్ పి) అందేలా ఈ చర్యలు దోహదపడతాయని పేర్కొన్నారు ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం ప్రవాణి నియంత్రించడం ద్వారా స్థానిక రైతుల ప్రయోజనాలు కాపాడతాయి అని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ పౌరసరఫరాలకార్పొరేషన్ ఎస్ కృష్ణవేణి వాజేడు తాసిల్దార్ శ్రీనివాస్ డిప్యూటీ తహసిల్దార్ సివిల్( సప్లయిస్ ) విజయ్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ రామ్ సింగ్ తదితర రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు





# ఈ పండ్లను పొరపాటున కూడా ఫ్రిడ్జ్‌లో పెట్టకండి..

రోజువారీ ఆహారంలో పండ్లకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇవి శరీరానికి శక్తిని అందించడమే కాక.. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే రోజూ తీసుకోవాల్సినవే. అయితే కొందరు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు ఫ్రిడ్జ్ సహాయాన్ని తీసుకుంటారు. కానీ కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచడం వల్ల పోషకాలు తగ్గిపోతాయి. అంతేకాదు వాటి సహజమైన రుచి, నాణ్యత కూడా తగ్గిపోతుంది. వేసవిలో ఎక్కువగా కనిపించే పుచ్చకాయను చాలా మంది ఫ్రిడ్జ్ లో నిల్వ చేస్తారు. కానీ దీని తేమ, పోషక విలువలు గది ఉష్ణోగ్రతలోనే బాగుంటాయి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు ఇందులో ఉండే లైకోపిన్, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పని చేయలేకపోతాయి. అందువల్ల పుచ్చకాయను ఫ్రిడ్జ్ లో కాకుండా గది ఉష్ణోగ్రతలో నిల్వ చేయాలి.మార్కెట్‌లో లభించే మామిడిపండ్లలో చాలా భాగం ఇథలీన్ వాయువుతో మగ్గించబడుతుంటాయి. అలాంటి పండ్లు ఫ్రిడ్జ్ లో ఉంచితే అవి త్వరగా నల్లబడిపోతాయి. మామిడి ఇంకా మగ్గని దశలో ఉంటే గది ఉష్ణోగ్రతే మంచి పరిష్కారం. పండిన తరువాత కొంతసేపు నిల్వ ఉంచాలంటే ఫ్రిడ్జ్ లో పెట్టవచ్చు కానీ ఎక్కువసేపు ఉంచకపోవడం ఉత్తమం.అరటిపండ్లను చల్ల ప్రదేశాల్లో ఉంచినప్పుడు అవి త్వరగా రంగు మారి నలుపు అవుతాయి. ఫలితంగా అందవిహీనంగా మారిపోతాయి. పైగా రుచి కూడా తగ్గిపోతుంది. కనుక అరటిపండ్లను గదిలో ఉంచితేనే అవి సన్నగా ఉండి రుచికరంగా ఉంటాయి. పండని అవకాడోను ఫ్రిడ్జ్‌లో పెట్టినప్పుడు అది సమయానికి మగ్గకపోవచ్చు. కాస్త మగ్గిన తర్వాత ఫ్రిడ్జ్‌లో ఉంచితే కొంతకాలం నిల్వ ఉంటుంది. కానీ రుచి మెత్తబడకుండా ఉండాలంటే గది ఉష్ణోగ్రతే మేలు చేస్తుంది.చల్లదనంలో ఉంచిన ద్రాక్ష పండ్లు తేమ కోల్పోయి త్వరగా వాడిపోతాయి. ఫలితంగా రుచి తగ్గిపోతుంది. గది ఉష్ణోగ్రతలో ఉంచితే ఇవి తాజాగా ఉంటాయి. అయితే ఎక్కువ రోజులు నిల్వ ఉంచే అవసరం ఉంటే ఎయిర్‌టైట్ డబ్బాలో వేసి ఫ్రిడ్జ్ లో పెట్టడం మంచిది.



పీచ్ పండ్లు సున్నితంగా ఉండే తేమతో నిండినవి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు వాటి తేమ తగ్గిపోతుంది. దీని వల్ల చర్మం కఠినంగా మారి రుచి బాగా తగ్గిపోతుంది. సహజంగా మగ్గే అవకాశం ఉండే స్థలంలో ఉంచడం ఉత్తమం. పైనాపిల్ పండిన తర్వాత గది ఉష్ణోగ్రతలోనే ఉంచడం మంచిది. చల్లదనంలో ఉంచినప్పుడు దీనిలోని తేమ పోయి రుచి తగ్గిపోతుంది. అయితే పూర్తిగా మగ్గిన పైనాపిల్ ముక్కలను ఫ్రిడ్జ్‌లో తక్కువ సమయం ఉంచితే హానికరం కాదు. బాదం, జీడిపప్పు, కిస్మిస్ లాంటి డ్రైఫ్రూట్స్‌ను ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు అవి తేమతో తడిసిపోతాయి. ఫలితంగా ఫంగస్ ఏర్పడి రుచి మారుతుంది. ఇవి పొడి ప్రదేశంలో గాలి చొరబడకుండా ఉండే డబ్బాలో ఉంచడం ఉత్తమం. పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదే. కానీ వాటిని ఎలా నిల్వ ఉంచుతున్నామనేది కూడా ముఖ్యం. ప్రతి పండుకు తగిన ఉష్ణోగ్రత అవసరం ఉంటుంది. కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో పెట్టడం వల్ల వాటి పోషకాలు తగ్గిపోతాయి. కాబట్టి పండ్లు ఫ్రెష్‌గా, ఆరోగ్యకరంగా ఉండాలంటే వాటి లక్షణాలను బట్టి నిల్వ చేసే తీరు మార్చుకోవాలి.





వెంకటాపురంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ హామీ

# ఈ సమస్య ఉన్నా సరైన తిండి తింటే బరువు తగ్గడం పెద్ద కష్టమేం కాదట

పీసీఓఎస్ ఒకసారి వచ్చిన తర్వాత చాలా కాలం పాటు సమస్యలు కలిగిస్తుంది. ఇది మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా బరువు పెరగడం చాలా సాధారణం. కొంతమంది మాత్రం బరువు తగ్గలేమనుకుంటారు. కానీ ఇది కరెక్ట్ కాదు. సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులతో బరువును తగ్గించవచ్చు.పీసీఓఎస్ ఉన్న వారిలో ఇన్సులిన్ హార్మోన్ సరిగా పని చేయదు. దీని వలన గ్లూకోజ్ స్థాయిలు పెరిగి శరీరానికి ఇన్సులిన్ తగిన విధంగా స్పందించదు. దీని ఫలితంగా శరీరం కొవ్వును నిల్వ చేసుకుంటుంది. ఇలా శరీర బరువు పెరుగుతుంది. అయితే ప్రతిరోజూ తినే ఆహారంలో చిన్న చిన్న మార్పులు చేయడం వల్ల బరువును తగ్గించవచ్చు.పొట్టలో ఉండే మంచి బ్యాక్టీరియా జీర్ణక్రియను మెరుగుపరచి బరువును నియంత్రించేందుకు సహాయం చేస్తుంది. కానీ పీసీఓఎస్ ఉన్నవారిలో ఈ మంచి బ్యాక్టీరియా తక్కువగా ఉంటుంది. అందుకే పెరుగు, చద్దన్నం, పచ్చళ్ళు, ఇడ్లీ, దోసె లాంటి పులియబెట్టిన పదార్థాలు తీసుకోవడం మంచిది.ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం వల్ల ఎక్కువసేపు ఆకలేయదు. ఇది ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుంది. హార్మోన్ల సమతుల్యత కూడా చక్కబడుతుంది. ఫలితంగా బరువు తగ్గే అవకాశాలు పెరుగుతాయి. ఓట్స్, బ్రొకోలి, అవకాడో, బెర్రీస్, తృణధాన్యాలు, యాపిల్స్ వంటి ఫలాలు తినడం మంచిది.పీసీఓఎస్ ఉన్నవారిలో శరీర వాపు ఎక్కువగా కనిపిస్తుంది. దీర్ఘకాలంగా వాపు ఉండడం వల్ల బరువు పెరగడం జరుగుతుంది. దీన్ని తగ్గించేందుకు మెడిటెరేనియన్ డైట్ ఉపయోగపడుతుంది. ఇందులో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆలివ్ నూనె వంటివి ఉండాలి. అలాగే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉండే చేపలను ఆహారంలో చేర్చటం శరీరానికి మేలు చేస్తుంది. కొవ్వులంటే బరువు పెరుగుతుందనే భయం చాలా మందిలో ఉంటుంది. కానీ మంచి కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి. అవకాడో, ఆలివ్ నూనె, నట్స్, కొబ్బరి నూనె వంటివి తినడం వల్ల ఆకలిని తగ్గించవచ్చు. దీని వలన బరువు తగ్గడం సులభమవుతుంది. కేవలం క్యాలరీలు తగ్గిస్తే సరిపోదు. ప్రాసెస్ చేసిన ఆహారాలు, జంక్ ఫుడ్ నుంచి దూరంగా ఉండాలి. గుడ్లు, పాలు, మాంసం, చేపలు లాంటి ప్రోటీన్ ఉన్న ఆహారం తినడం వల్ల ఎక్కువ సేపు ఆకలేయదు. ప్రతివారం కనీసం మూడు రోజులు బరువులెత్తే వ్యాయామాలు చేయడం వల్ల నడుము చుట్టూ ఉన్న కొవ్వు కరిగిపోతుంది. పూర్తి నిద్ర, ఒత్తిడి తగ్గించే యోగా, ధ్యానం చేయడం వల్ల కూడా బరువు తగ్గడంలో సహాయం చేస్తాయి.



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం



# ఐపీఎల్‌లో బీసీసీఐ కొత్త రూల్... వాళ్లు ఇక డగౌట్‌కే పరిమితం!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) క్రమశిక్షణ దిశగా మరో కీలక అడుగు వేసింది. 2026 సీజన్ నుంచి అమల్లోకి వచ్చేలా ఒక కఠినమైన నిబంధనను ప్రవేశపెట్టింది. మ్యాచ్ సమయంలో మైదానం చుట్టూ అదనపు ఆటగాళ్ల (సబ్‌స్టిట్యూట్, బెంచ్ ఆటగాళ్లు) అనవసర కదలికలను పూర్తిగా నియంత్రించడమే ఈ కొత్త రూల్ ముఖ్య ఉద్దేశం. ఈ నిబంధన ఐపీఎల్‌లోని అన్ని జట్లకు వర్తిస్తుందని బీసీసీఐ స్పష్టం చేసింది. గతంలో మ్యాచ్ సమయంలో డగౌట్‌లో ఉన్న ఆటగాళ్లు డ్రింక్స్ తీసుకురావడం, సహచరులకు సందేశాలు అందించడం, వార్మప్ చేయడం వంటి కార్యకలాపాల కోసం బౌండరీ లైన్ వద్ద స్వేచ్ఛగా తిరిగేవారు. అయితే, దీనివల్ల మైదానం పరిసరాల్లో గందరగోళం నెలకొనడంతో పాటు, కొన్నిసార్లు మ్యాచ్‌కు ఆటంకం కలుగుతోందని బీసీసీఐ భావించింది. ఈ నేపథ్యంలో, ఆటను మరింత సజావుగా, వృత్తిపరంగా నిర్వహించేందుకు ఈ కొత్త నియమావళిని రూపొందించింది. ఈ నిబంధనల గురించి ఇప్పటికే జట్లకు సమాచారం అందించినట్టు తెలుస్తోంది.

కొత్త నిబంధనలోని ముఖ్యాంశాలు:

మ్యాచ్ కోసం ప్రకటించిన 16 మంది ఆటగాళ్లకు మాత్రమే మైదానం పరిసరాల్లో తిరిగేందుకు అనుమతి ఉంటుంది. డ్రింక్స్ అందించడం వంటి పనులు కూడా వీరే చేయాలి. అఈ 16 మంది కాకుండా స్క్వాడ్‌లోని మిగతా ఆటగాళ్లు పూర్తిగా డగౌట్‌కే పరిమితం కావాలి. మైదానంలోకి అడుగుపెట్టడానికి వీల్లేదు. అసబ్‌స్టిట్యూట్‌లలో గరిష్ఠంగా ఐదుగురు ఆటగాళ్లు మాత్రమే (బిబ్స్ ధరించి) బౌండరీ లైన్ దగ్గర వార్మప్ లేదా ఇతర కార్యకలాపాల కోసం నిలబడవచ్చు. అబౌండరీ లైన్‌కు, ఎల్‌ఈడీ అడ్వర్టైజ్‌మెంట్ బోర్డులకు మధ్య ఉన్న ప్రాంతంలో ఇతర ఆటగాళ్ల కదలికలను పూర్తిగా నిషేధించారు. ఈ మార్పులపై ఓ జట్టు వర్గాలు స్పందిస్తూ, "మ్యాచ్ సమయంలో సబ్‌స్టిట్యూట్ ఆటగాళ్లు ఎవరూ కదలకూడదని, డ్రింక్స్ కూడా తీసుకురాకూడదని మాకు ఇటీవలే సూచనలు అందాయి. మ్యాచ్‌కు ఎంపిక చేసిన 16 మంది మాత్రమే ఆ పనులు చేయగలరు. మిగిలిన వారు డగౌట్‌లోనే కూర్చోవాలి" అని వివరించాయి. సాధారణంగా ఐపీఎల్ జట్ల స్క్వాడ్‌లో 25 మంది వరకు ఆటగాళ్లు ఉంటారు. కొత్త నిబంధనతో మ్యాచ్ ఆడని ఆటగాళ్ల కదలికలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడనుంది. అయితే, ఈ మార్పుకు గల అధికారిక కారణాలను బీసీసీఐ ఇంకా వెల్లడించలేదు. ఈ నియమం వల్ల మ్యాచ్‌ల ప్రసార సమయంలో మైదానం చుట్టూ అనవసర రద్దీ తగ్గి, మరింత ప్రొఫెషనల్ లుక్ వస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బుమ్రాలోనూ భయం పుట్టించాడు: వైభవ్ సూర్యవంశీపై డేల్ స్టెయిన్ ప్రశంసలు

రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ తన దూకుడైన బ్యాటింగ్‌తో బౌలర్లపై మానసికంగా ఆధిపత్యం చెలాయిస్తున్నాడని, చివరికి జస్‌ప్రీత్ బుమ్రా లాంటి మేటి బౌలర్లను కూడా తప్పిదాలు చేసేలా ఒత్తిడికి గురిచేస్తున్నాడని దక్షిణాఫ్రికా మాజీ దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ ప్రశంసించాడు. సూర్యవంశీ బౌలర్ల గుండెల్లో భయాన్ని నింపుతున్నాడని ఆయన అభిప్రాయపడ్డాడు. మంగళవారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా వేసిన తొలి బంతినే సూర్యవంశీ మిడ్-ఆన్ మీదుగా బౌండరీ తరలించిన విషయాన్ని స్టెయిన్ గుర్తుచేశాడు. "బుమ్రా వేసిన ఆ బంతి స్లాట్‌లో పడింది. బుమ్రా నుంచి ఇలాంటి బంతి రావడం చాలా అరుదు. 'తప్పు చేస్తే సిక్స్ కొడతాడు' అని బుమ్రా మదిలో కూడా మెదిలి ఉంటుంది. అలా అనుకున్నప్పుడు చాలాసార్లు పొరపాట్లు జరుగుతాయి. సరిగ్గా అదే జరిగింది," అని స్టెయిన్ వివరించాడు. సూర్యవంశీకి భయం లేదని, ఎదురుగా ఉన్న బౌలర్ ఎవరైనా సరే, చెత్త బంతి వేస్తే శిక్షించడం ఖాయమని స్టెయిన్ అన్నాడు. "ఆ కుర్రాడికి భయమంటే తెలియదు. బౌలర్ బుమ్రా అయినా, సాధారణ బౌలర్ అయినా సరే.. బంతి మిస్ అయితే బౌండరీ దాటాల్సిందే. ఇది అద్భుతమైన బ్యాటింగ్" అని కొనియాడాడు. గౌహతిలో వర్షం కారణంగా కుదించిన ఈ మ్యాచ్‌లో, యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ తొలి వికెట్‌కు 80 పరుగుల భాగస్వామ్యం అందించారు. సూర్యవంశీ కేవలం 14 బంతుల్లో 39 పరుగులు చేయగా, జైస్వాల్ 32 బంతుల్లో 77 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ విజయంతో రాజస్థాన్ రాయల్స్ ఈ సీజన్‌లో వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది.



# ఒక్క పరుగు తేడాతో గెలిచిన గుజరాత్... ఉత్కంఠ పోరులో ఢిల్లీ ఓటమి



ఐపీఎల్ 2026లో మరో ఉత్కంఠభరిత మ్యాచ్ అభిమానులను మునివేళ్లపై నిలబెట్టింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ పోరులో గుజరాత్ టైటాన్స్ కేవలం ఒక్క పరుగు తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై థ్రిల్లింగ్ విజయం సాధించింది. చివరి ఓవర్‌లో ఢిల్లీ విజయానికి 13 పరుగులు అవసరమైన దశలో, బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ అద్భుతంగా బౌలింగ్ చేసి గుజరాత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. చివరి ఓవర్ తొలి బంతికే విప్రాజ్ నిగమ్ ఫోర్ కొట్టడంతో ఢిల్లీ గెలుపు ఖాయమనిపించింది. కానీ, తర్వాతి బంతికే నిగమ్‌ను ఔట్ చేసిన ప్రసిద్ధ్, మ్యాచ్‌ను గుజరాత్ వైపు తిప్పాడు. నాలుగో బంతిని డేవిడ్ మిల్లర్ సిక్సర్‌గా మలచడంతో సమీకరణం 2 బంతుల్లో 2 పరుగులుగా మారింది. ఐదో బంతికి పరుగు రాకపోవడంతో ఉత్కంఠ తారాస్థాయికి చేరింది. చివరి బంతికి 2 పరుగులు అవసరం కాగా, మిల్లర్ షాట్ మిస్ అవ్వగా.. పరుగు కోసం ప్రయత్నించిన కుల్దీప్ రనౌట్ కావడంతో గుజరాత్ సంబరాల్లో మునిగిపోయింది. 211 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ చివరి వరకు పోరాడింది. కేఎల్ రాహుల్ (52 బంతుల్లో 92) అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును గెలుపు అంచుల వరకు తెచ్చాడు. చివర్లో డేవిడ్ మిల్లర్ (20 బంతుల్లో 41) మెరుపులు మెరిపించినా ఫలితం లేకపోయింది. గుజరాత్ బౌలర్లలో రషీద్ ఖాన్ 17 పరుగులిచ్చి 3 వికెట్లతో ఢిల్లీని దెబ్బకొట్టాడు. అంతకుముందు, గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 210 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (70), జోస్ బట్లర్ (52), వాషింగ్టన్ సుందర్ (55) అర్ధ సెంచరీలతో జట్టుకు భారీ స్కోరు అందించారు.

# గిల్ ధమాకా... బట్లర్, సుందర్ బాదుడు.. గుజరాత్ టైటాన్స్ భారీ స్కోరు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఖ్రూ) 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు పరుగుల సునామీ సృష్టించారు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరుగుతున్న 14వ మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్, నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 210 పరుగుల భారీ స్కోరు సాధించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (70), జోస్ బట్లర్ (52), వాషింగ్టన్ సుందర్ (55) అద్భుతమైన హాఫ్ సెంచరీలతో చెలరేగారు. దీంతో ఢిల్లీ ముందు 211 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిర్దేశించారు.

బట్లర్ విధ్వంసం.. గిల్ బాధ్యతాయుత ఇన్నింగ్స్

టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న ఢిల్లీకి ఆరంభంలోనే చిన్న ఊరట లభించింది. ఇన్నింగ్స్ మూడో ఓవర్లో సాయి సుదర్శన్ (12) ముకేశ్ కుమార్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అయితే, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన జోస్ బట్లర్.. ఢిల్లీ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ముఖ్యంగా బట్లర్ తనదైన శైలిలో సిక్సర్లు, ఫోర్లతో విరుచుకుపడ్డాడు. కేవలం 27 బంతుల్లోనే 3 ఫోర్లు, 5 భారీ సిక్సర్లతో 52 పరుగులు చేసి పెను విధ్వంసం సృష్టించాడు. ఈ క్రమంలో గిల్‌తో కలిసి రెండో వికెట్‌కు 60 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ప్రమాదకరంగా మారుతున్న బట్లర్‌ను స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ పెవిలియన్ పంపడంతో ఢిల్లీ శిబిరం ఊపిరి పీల్చుకుంది.

కెప్టెన్, సుందర్ సెంచరీ భాగస్వామ్యం బట్లర్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన వాషింగ్టన్ సుందర్‌తో కలిసి కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఒకవైపు బాధ్యతాయుతంగా ఆడుతూనే, మరోవైపు చెత్త బంతులను బౌండరీలకు తరలించాడు. సుందర్ కూడా అద్భుతంగా రాణించడంతో గుజరాత్ స్కోరు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఈ ఇద్దరూ కలిసి మూడో వికెట్‌కు ఏకంగా 104 పరుగుల సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ క్రమంలో గిల్ 45 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లతో 70 పరుగులు చేసి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. మరోవైపు సుందర్ కేవలం 32 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 55 పరుగులు చేసి జట్టు స్కోరును 200 దాటించడంలో కీలక పాత్ర పోషించాడు.

తేలిపోయిన ఢిల్లీ బౌలింగ్

గుజరాత్ బ్యాటర్ల ధాటికి ఢిల్లీ బౌలర్లు పూర్తిగా తేలిపోయారు. కెప్టెన్ అక్షర్ పటేల్ సహా అందరూ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. ముకేశ్ కుమార్ 4 ఓవర్లలో 55 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీయగా, కుల్దీప్ యాదవ్ 42 పరుగులిచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. ఒక్క లుంగి ఎంగిడి మాత్రమే పొదుపుగా బౌలింగ్ చేసి 4 ఓవర్లలో 24 పరుగులిచ్చి ఒక వికెట్ తీశాడు. చివరి ఓవర్లలో గ్లెన్ ఫిలిప్స్ (14లి) కూడా మెరుపులు మెరిపించడంతో గుజరాత్ స్కోరు 210 పరుగులకు చేరింది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



# నా జీవితంలో ఒక బ్రేకప్ ఉంది: కృతి శెట్టి

'ఉప్పెన' బ్యూటీ కృతి శెట్టి, 'లవ్ టుడే' ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ జంటగా నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' (లా.×.ఖ) సినిమా విడుదలకు సిద్ధమైంది. విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా జరిగిన ప్రమోషన్లలో ఈ ఇద్దరు సెలబ్రిటీలు తమ బ్రేకప్స్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారాయి.కృతి శెట్టి మాట్లాడుతూ... తనకు గతంలో ఒకసారి బ్రేకప్ జరిగిందని వెల్లడించింది. ఈ విషయం తన తల్లికి కూడా తెలుసని, ప్రస్తుతం మాత్రం తాను సింగిల్‌గా ఉన్నానని స్పష్టం చేసింది. అలాగే సోషల్ మీడియాలో తనపై నెగిటివిటీ ప్రచారం చేసే వారిని ఏమాత్రం ఆలోచించకుండా వెంటనే బ్లాక్ చేస్తానని ఆమె క్లారిటీ ఇచ్చింది. ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ... తన లైఫ్ లో ఒకటి కాదు, చాలా బ్రేకప్స్ జరిగాయని నవ్వుతూ చెప్పాడు. అవతలి వాళ్లే తనను బ్లాక్ చేశారని నిజాయతీగా ఒప్పుకున్నాడు. కాలేజీ రోజుల్లో అమ్మాయిల మెసేజ్‌లకు తాను చాట్ జీపీటీ కంటే వేగంగా రిప్లై ఇచ్చేవాడినని, అంతలా కష్టపడినా చివరకు సింగిల్‌గానే మిగిలిపోయానని సరదాగా వ్యాఖ్యానించాడు.

## వాటికి దూరంగా ఉండండి: యువతకు రజనీకాంత్ కీలక సూచన

సూపర్‌స్టార్ రజనీకాంత్ యువతను ఉద్దేశించి అత్యంత కీలకమైన, భావోద్వేగపూరితమైన సందేశాన్ని ఇచ్చారు. సినిమాల్లోని సాహసాలను చూసి నిజ జీవితంలో ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన హితవు పలికారు.ప్రస్తుత కాలంలో యువత తప్పుడు మార్గాల్లో వెళ్లడంపై రజనీ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డ్రగ్స్, మద్యం వంటి భయంకరమైన వ్యసనాలకు బానిసలైతే తమ జీవితాలే కాకుండా, వారిని నమ్ముకున్న తల్లిదండ్రుల జీవితాలు కూడా నాశనమవుతాయని హెచ్చరించారు. "క్రమశిక్షణ లేని జీవితం నరకంతో సమానం" అని ఆయన స్పష్టం చేశారు.సినిమాల్లో హీరోలు చేసే స్టంట్లు చూసి స్ఫూర్తి పొంది రోడ్లపై బైక్ రేసింగ్‌లు చేయడం ప్రాణాపాయమని, అటువంటి పనులకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశలో చదువుపైనే పూర్తి నిబద్ధతతో ఉండాలని, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. అలవాట్లు సరిగ్గా లేని స్నేహితులకు దూరంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యతని గుర్తుచేశారు. తన సినిమాల గురించి మాట్లాడుతూ... అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జైలర్ 2' షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. అలాగే సిబి చక్రవర్తి దర్శకత్వంలో, కమల్ హాసన్ నిర్మాణంలో రాబోతున్న 'తలైవర్ 173' ప్రాజెక్ట్ విశేషాలను కూడా పంచుకున్నారు.





# నేను ముందే చూశాను.. మీకు తెలీదు: ట్రోలర్లకు దీపిక ఘాటు సమాధానం

బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' సినిమా సృష్టిస్తున్న ప్రభంజనం అంతా ఇంతా కాదు. ఈ చిత్రం ఏకంగా రూ. 1000 కోట్ల మార్క్‌ను దాటిన తొలి బాలీవుడ్ చిత్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది. అయితే, భర్త రణ్‌వీర్ సింగ్ సాధించిన ఈ భారీ విజయంపై దీపికా పదుకొణె ఎందుకు స్పందించడం లేదని గత కొన్ని రోజులుగా ట్రోల్స్ వస్తున్నాయి. తాజాగా ఈ విమర్శలపై దీపిక తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు.దీపిక తన భర్త సినిమా ఎందుకు చూడటం లేదు? ఆ సినిమా గురించి ఎందుకు మాట్లాడటం లేదు? అనే పోస్ట్‌పై ఆమె స్పందించారు. "మీ అందరికంటే ముందే నేను ఆ సినిమాను చూశాను. ఈ విషయం మీకు తెలియదు. ఇప్పుడు చెప్పండి.. ఎవరు ఎవరిని విమర్శించాలి?" అంటూ వ్యంగ్యంగా రిప్లై ఇచ్చారు. సోషల్ మీడియాలో పోస్ట్‌ల ఆధారంగా ప్రేమనో, మద్దతునో కొలవలేమని ఆమె ఈ రిప్లై ద్వారా స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టనంత మాత్రాన తన భర్తకు మద్దతు ఇవ్వడంలేదు అనుకోవడం సరికాదని అన్నారు. మరోవైపు, ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రణ్‌వీర్ సింగ్‌తో పాటు ఆర్. మాధవన్, అక్షయ్ ఖన్నా వంటి స్టార్స్ కీలక పాత్రలు పోషించారు. విడుదలైన రోజు నుండి ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తూనే ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com